# 7

## మూల వాక్యము: అపొస్తలుల కార్యములు 20:6, 7

# ఆచరించే దినం

సంఘపు ప్రారంభ దినములనుండి, ఆదివారం క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనము అచరించే క్రమమైన దినం, దానిని "వారంలో మొదటి దినం" అని అంటారు (అపొస్తలుల కార్యములు 20:7). నిశ్చయముగా అపొస్తలుల కార్యములు 20:7లో, "రొట్టె విరుచుట" అంటే ప్రభువు రాత్రి భోజనమని అర్థము.[1]

"వారంలో మొదటి దినం" సబ్బాతు దినం కాదు, కాని సబ్బాతు దినం తర్వాత దినము అని సువార్త భాగములు స్పష్టం చేస్తున్నాయి (మత్తయి 28:1; మార్కు 16:1, 2; లూకా 23:56; 24:1 చూడు). బైబిల్ కాని యితర చారిత్రిక డాక్యుమెంట్స్ క్రైస్తవులు సబ్బాతు దినమున ప్రభువు రాత్రి భోజనమును ఆచరించినట్లు తెలుపుటలేదు. దీనికి విరుద్ధముగా, ఆదివారము క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనము కొరకు కూడియున్నట్లు పూర్వపు రికార్డులు సాక్ష్యమిస్తున్నాయి.

### సబ్బాతును - ఆచరించుట

సబ్బాతు దినము యేసు యొక్క మరణ పునరుత్థాన దినాలకు సంబంధించినవి కావు, కాని ఆ దినము (సబ్బాతు దినమున) ఆ రెండు సంభవాలకు మధ్య దినానికి సంబంధించినది. దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వమునుండి విడిపించుటను గుర్తు చేసుకొనుటకు సబ్బాతు దినం యూదులకు నియమించబడినది (ద్వితీయోపదేశకాండము 5:15). ఐగుప్తును విడుచుటకు ముందు కాదు, తర్వాత, సీనాయి కొండవద్ద సబ్బాతు దినము ఆచరించే ఆజ్ఞను వారితో చెప్పెను. నెహెమ్యా ఈ ముఖ్యమైన సంఘటనను ఇశ్రాయేలీయుల చరిత్రలో తిరిగి చెప్పాడు:

> సీనాయి పర్వతము మీదికి దిగి వచ్చి ఆకాశమునుండి వారితో మాటలాడి, వారికి నీతియుక్తమైన విధులను సత్యమైన ఆజ్ఞలను మేలుకరములైన కట్టడలను ధర్మములను నీవు దయచేసితివి. వారికి నీ పరిశుద్ధమైన విశ్రాంతి దినమును ఆచరింప నాజ్ఞ ఇచ్చి నీ దాసుడైన మోషే ద్వారా ఆజ్ఞలను కట్టడలను ధర్మశాస్త్రమును వారికి నియంమించితివి (నెహెమ్యా 9:13, 14).

సబ్బాతుకు సంబంధించిన అనేక సత్యములు స్పష్టమౌచున్నవి: మోషే ద్వారా అబ్రాహాము సంతతియైన, ఇశ్రాయేలీయులకు ఒక నియమమును సీనాయి కొండమీద చేసెను (నెహెమ్యా 9:7, 8, 13, 14). మోషే ద్వారా దేవుడు ఈలాగు సెలవిచ్చెను,

> నీవు ఐగుప్తుదేశమందు దాసుడవైయున్నప్పుడు నీ దేవుడైన యెహోవా బాహుబలము చేతను చాచిన చేతి చేతను నిన్ను అక్కడ నుండి రప్పించెనని జ్ఞాపకము చేసికొనుము. అందుచేతను విశ్రాంతిదినము ఆచరింపవలెనని నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించెను (ద్వితీయోపదేశకాండము 5:15).

సబ్బాతు దినాన దేవుడు పూజింపబడలేదు లేదా ఇశ్రాయేలీయులను అలాగు చేయమని చెప్పలేదు. ఇశ్రాయేలీయులు విశ్రమించుటకు ఏడవ దినమును ఎన్నుకొన్నాడు, ఎందుకనగా దేవుడు ఆ దినాన విశ్రమించాడు (నిర్గమకాండము 20:11). దేవుడు భూమ్యాకాశములను సృజించినందుకు ఆయనను గౌరవించుటకు సబ్బాతు ప్రత్యేకమైన దినము కాదు గాని వారు ఈ సబ్బాతు ఆజ్ఞలకు లోబడాలి:

- వారు వారి స్థలములను విడిచి బయటకు వెళ్ళకూడదు (నిర్గమకాండము 16:29బి).
- వారు వారి తరతరములకు సబ్బాతును ఆచరించాలి (నిర్గమకాండము 31:12, 13, 16).
- దేవునికి ఇశ్రాయేలీయులకు ఈ దినము ఒక సూచనగా ఉన్నదని వారు తెలిసికొనవలసియుండెను (నిర్గమకాండము 31:13).
- వారు ఆ దినమున పనిచేయకుండ పరిశుద్ధ దినముగా ఆచరించాలి (నిర్గమకాండము 31:14; ద్వితీయోపదేశకాండము 5:12–15; యిర్మీయా 17:24).
- ఆ దినమున వారు పనిచేసి దానిని అపవిత్ర పరచకూడదు (నిర్గమకాండము 31:14; 35:2).
- సబ్బాతు దినమున పనిచేయువారు మరణ శిక్ష నొందుదురు (నిర్గమకాండము 31:14, 15; 35:2).
- ఇశ్రాయేలీయులకు దేవునికి మధ్య నిత్య నిబంధనగా సబ్బాతును వారు అంగీకరించాలి (నిర్గమకాండము 31:16).
- వారు దీనిని పూర్తి విశ్రాంతిగా గౌరవించాలి (నిర్గమకాండము 35:2).
- వారు అగ్ని రాజబెట్ట కూడదు (నిర్గమకాండము 35:3).
- పిండితో చేసిన పండ్రెండు భక్ష్యములను రెండు వరసలలో పరిశుద్ధ స్థలములోని బంగారు బల్లపై ప్రధాన యాజకుడు వాటిని ఉంచవలెను (లేవీయకాండము 24:5–8).
- యాజకులు పిండి మరియు పానార్పణములను మరియు రెండు గొఱ్ఱెపిల్లలను అర్పించవలెను (సంఖ్యాకాండము 28:1–9).
- దేవుడు ఐగుప్తు బానిసత్వమునుండి ప్రజలను విడిపించెనని వారు జ్ఞాపకము చేసికొనవలెను (ద్వితీయోపదేశకాండము 5:15).
- ఏ వ్యాపారము జరుగకుండునట్లు పట్టణపు గుమ్మములను మూసివేయవలెను (నెహెమ్యా 13:19–21; యిర్మీయా 17:24).

ఏ పాత నిబంధన లేదా క్రొత్త నిబంధన వాక్యములుగాని నియామక కాలములలో సబ్బాతు దినమున ప్రత్యేక దినముగా దేవుని ఆరాధించుటకు కూడినట్లుగాని ప్రభువు రాత్రి భోజనమును ఆచరించినట్లుగాని చెప్పలేదు. ప్రతిగా, దేవుడు తన మహాశక్తిచేత ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వమునుండి విడిపించిన దానిని జ్ఞాపకం చేసుకొనుటకు లేక విశ్రమించుటకు ఇశ్రాయేలీయులకు ప్రత్యేక దినము (ద్వితీయోపదేశకాండము 5:15).

ఇందుచేత దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి బయలుదేరువరకు మరియు సీనాయి చేరువరకు వారితో దీనిని చేయలేదు (నెహెమ్యా 9:13, 14). ఐగుప్తునుండి విడుదల పొందకుండ విడుదల పొందినట్లు వారు ఎలా జ్ఞాపకం చేసుకుంటారు?

క్రైస్తవులలో ఎక్కువమంది ఇశ్రాయేలీయుల పూర్వీకులనుండి వచ్చినవారు కారు గనుక ఐగుప్తు బానిసత్వమునుండి విడుదల పొందుట వారికి తుచ్ఛమైన అర్థమౌతుంది. క్రైస్తవులకు ప్రత్యేకమైన దినం, వారంలో మొదటి దినం, ఆదివారమైయుంది. ఈ దినం మనము మన పాపములనుండి విమోచింపబడిన దానిని, మరియు యేసు మరణ పునరుత్థానము ద్వారా నూతన ఆత్మీయ జీవము పొందిన దానిని జ్ఞాపకము చేసుకొనెదము. దేవుని సబ్బాతు నిబంధన ఇశ్రాయేలీయులకు మాత్రమే అయినందున (నిర్గమకాండము 31:13, 16), ఇతరులు మనలను సబ్బాతు ఆచరించు విషయమై విమర్శించకుండ లేదా తీర్పు తీర్చబడకుండ ఉండెదము (కొలొస్సయులకు 2:16).

చారిత్రిక రచనలను ఆలోచించిన తరువాత, Everett Ferguson ఈ విధంగా ముగింపు నిచ్చారు,

> ఆది క్రైస్తవులు ఆరాధనా దినము కొరకైన రుజువు స్పష్టంగాను మరియు తప్పులేనిదైయున్నది. వారు ఏడవ దినమును, సబ్బాతు దినమును, యూదులవలె ఆచరించలేదు, గాని వారు వారంలో మొదటి దినమున, క్రీస్తు పునరుత్థానుడైన దినమున కూడిరి.[2]

ఇది చారిత్రాత్మక సమాచారపు విచారణలో బలమైన పరిశీలనైయున్నది. క్రైస్తవ్యపు ప్రారంభ దినాలనుండి మూడవ శతాబ్దమువరకు మరియు తర్వాత కూడ ప్రభువు రాత్రి భోజనమును ఆదివారము మాత్రమే ఆచరించారు ఏ ఇతర దినమునందు గాని లేదా ప్రతిరోజున ఆచరించలేదు.

## వారంలో మొదటి దినం (ఆదివారం), ప్రభువు దినం

ప్రారంభ క్రైస్తవులు ఆచరించిన క్రొత్త నిబంధన బోధకు సంబంధించి కొన్ని ముగింపులు చేయవచ్చును.

- వారు ఒక చోట కూడిరి (అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 11:18, 20, 33, 34).
- ఒక నిర్ణీత దినమున వారు కూడిరి (హెబ్రీయులకు 10:25 చూడు).
- వారికి ఒక ప్రత్యేక దినముగా, "ప్రభువు దినము" ఉండెను (ప్రకటన 1:10).
- వారు వారంలో మొదటి దినమున కూడుకొనిరి (అపొస్తలుల కార్యములు 20:7).
- వారు ప్రభువు రాత్రి భోజనమును వారంలో మొదటి దినమున, ఆదివారమున ఆచరించిరి (అపొస్తలుల కార్యములు 20:7).
- వారు వారంలో మొదటి దినమున, ఆదివారమున చందానిచ్చిరి (1 కొరింథీయులకు 16:2).

ఆదివారము, వారంలో మొదటి రోజు ప్రభువు రాత్రి భోజనము ఆచరించే ప్రత్యేక దినమై యుండెను. యోహాను ఈలాగు వ్రాశాడు, "ప్రభువు దినమందు నేను **ఆత్మ** వశుడనయ్యాను" (ప్రకటన 1:10ఎ). "ప్రభువు దినం" అనునది అది జరిగిన దాని చారిత్రక కాలంలో ఉపయోగించబడినదను అర్థముతో గ్రహించుకొనవలసియున్నది. ప్రారంభ క్రైస్తవ రచయితలు "ప్రభువు దినమును" (*te kuriake hemera*) యేసు యొక్క పునరుత్థాన జయమును తెలుపుటకు ఉపయోగించారు. క్రొత్త నిబంధనకు వెలుపల, దానిని ఆదివారము, వారంలో మొదటి దినమును తెలియపరచుటకు ఉపయోగించబడినది.

"ప్రభువు" అని ఈ సందర్భములో ఉపయోగించిన పదము నామవాచకము కాదు, కాని అది విశేషణము, అనగా ప్రభువును గౌరవించు దినం అని అర్థం. ఇలాంటి విశేషణమును "ప్రభువు రాత్రి భోజనమును," ప్రభువును గౌరవించు రాత్రి భోజనముగా ఉపయోగించబడినది (1 కొరింథీయులకు 11:20).[3] ప్రకటన 1:10లో అక్షరార్థముగా "ఇమ్పీరియల్ దినం." ఒక యింటర్ లినియర్ పుస్తకంలోని సూచనల్లో 1 కొరింథీయులకు 11:20ను ప్రస్తావిస్తూ యిలా తర్జుమా చేయుటకు గల కారణములను యిచ్చింది[4]: "ప్రభువు దినము" అనే పదప్రయోగం క్రైస్తవులు కూడుకొనే ప్రత్యేక దినమైన ఆదివారమును సూచించుటకు ఆది సంఘం ఉపయోగించింది.

> "తీర్పు దినమునకు" [పాత నిబంధన] మరియు [క్రొత్త నిబంధన]లో ప్రతిగా "ప్రభువు దినము"ను ఉపయోగించారని కొందరు భావించారు, అనేకమంది పండితులు ఇది ఆదివారమును గూర్చి ప్రస్తావించబడిందని తీర్మాణానికి వచ్చారు. ... ఆదివారమును ప్రస్తావించి దైవ ప్రేరేపితముకాని క్రైస్తవ రచనలలో "ప్రభువు దినమని" తరుచుగా ప్రస్తావించినందున ఈ తీర్మాణము స్థాపించబడింది.[5]

> వారంలోని మొదటి దినము క్రైస్తవులచే ప్రత్యేకంగా ఆచరించబడినట్టు [1 కొరింథీయులకు 16:2, అపొస్తలుల కార్యములు 20:7] సూచించబడింది. [ప్రకటన 1:10] ప్రభువు దినమని తొలిగా పిలువబడినది, అయితే ఉపయోగించిన తీరు ఈ బిరుదును వాడుకలో స్థాపించినట్లు అపొస్తలుల కాలం తర్వాత లభించిన రచనలలో కూడ కనిపించినట్టుంది.[6]

ప్రకటన 1:10లోని "ప్రభువు దినం" అను వాక్యభాగము పాత నిబంధనలోని "యెహోవా దినమని" భ్రమపడకూడదు.[7] క్రొత్త నిబంధనలో వ్యక్తపరచిన "ప్రభువు దినమును," దేవుని తీర్పు దినముగా లేదా ఉగ్రత దినముగా తలంచి భ్రమపడకూడదు.[8]

> యోహాను గారు ఈ దినమును తీర్పు దినానికి మార్చుకొన్నాడనే భావన, ప్రభువు దినము అనే మాటకు ఇచ్చిన సామాన్య అర్థానికి ఇది వ్యతిరేఖమైనది. మరియు ఇక్కడ దర్శనములోని అంశానికి భిన్నంగా కనిపిస్తుంది.[9]

వారంలో మొదటి దినాన (అపొస్తలుల కార్యములు 20:7), అది "ప్రభువు దినమున," ఇమ్పీరియల్ దినమున (ప్రకటన 1:10), క్రైస్తవులు వారి రాజును గుర్తు చేసుకొనుటకు మరియు గౌరవించుటకు "రొట్టె విరుస్తారు" "రాత్రి భోజనము" చేస్తారు. "రొట్టె విరుచుట" మరియు "రాత్రి భోజనము" అను రెండూ భోజనమును గూర్చి ఉపయోగించబడినవి. "ఎవరి భోజనము?" అనే ప్రశ్నకు జవాబు చెప్పాలి. స్పష్టంగా "రొట్టె విరుచుట" అనగా

ప్రభువు రాత్రి భోజనము, అని లూకా, కొరింథీయుల తన పత్రికలలో పౌలు తెలిపారు (1 కొరింథీయులకు 11:20).

సందర్భము మరియు వ్యాకరణము ప్రకారము, "రొట్టె విరుచుట" (అపొస్తలుల కార్యములు 2:42) ఇతర ఆరాధన కార్యక్రమములో – అపొస్తలుల బోధ, సహవాసము, మరియు ప్రార్థనలు మొదలైన వాటితో కలిపిన ఒక ప్రత్యేక ఆచరణయైయున్నది. నిర్దిష్టమైన ఆర్టికల్ "the" (*tou*) రొట్టెను విరుచుటను గురించి తెలుపుతుంది, గాని సాధారణ భోజనము కాదు. అపొస్తలుల కార్యములు 2:46లో, నిర్దిష్టమైన ఆర్టికల్ "the" కన్పించదు, "రొట్టె విరుచుట" అనగా ప్రభువు భోజనము కాదు కాని సాధారణ భోజనము అని ఆది క్రైస్తవులు, వారి ఇండ్లలో తినే భోజనము అని తెలుపుతుంది.

శిష్యులు ఆదివారమున పౌలు ప్రసంగము వినుటకు కాదు "రొట్టెను విరుచుటకే," కూడియుండిరి (అపొస్తలుల కార్యములు 20:7). ఏమైనప్పటికీ, దానిని అవకాశముగా చేసుకొని పౌలు వారికి బోధించాడు. అతడు త్రోయలో 7 రోజులు (అపొస్తలుల కార్యములు 20:6), సోమవారం నుండి ఆదివారం వరకు ఆగినందువల్ల పౌలు వారితో కలిశాడు. దీనికంటె ముందుగా ఆయన వారితో కలిసి సాధారణ భోజనముచేసి ఇతరులను కలిసి యుండవచ్చును: కానీ ఆదివారమువరకు వారితో సంఘముగా "కూడి" యుండలేదు.

NEB బైబిల్ నందు తెలిపినట్లు, త్రోయలోని కూడిక శనివారం సాయంత్రం జరిగియుండలేదు. త్రోయ రోమన్ కాలనీ అయినందున, దానిలోని ప్రజలు రోమా సమయాన్ని ఆచరించి యుండవచ్చును. యూదుల కాలమానం ప్రకారం సూర్యాస్తమయంలో సాయంత్రం 6.00 గంటలకు ఆదివారము ప్రారంభమయ్యెను. రోమా కాలమానం ప్రకారం, అర్థరాత్రి ఆదివారము ప్రారంభమయ్యెను. ఏ విధముగానైనా, ఈ క్రైస్తవులు వారంలో మొదటి దినము ఆదివారమున, కూడియున్నారు.

వారపు రోజుకు సంబంధించి యూదుల పరిభాష అర్థం కానివారు, *"mia ton sabbaton,"* అక్షరార్థముగా "సబ్బాతు దినాలలో ఒక దినమున" క్రైస్తవులు కూడిరని ముగింపు నిచ్చారు (అపొస్తలుల కార్యములు 20:7). యూదులు సబ్బాతుకు సంబంధించి రోజులను మాట్లాడుతుంటారు. సబ్బాతు దినం వారంలో ఏడవ రోజు (నిర్గమకాండము 20:10; ద్వితీయోపదేశకాండము 5:14), వారంలో చివరిరోజు సబ్బాతు దినం. తర్వాత రోజును (ఆదివారమును) (సబ్బాతు మొదటి దినం) "one of the Sabbath" అని అంటారు. (సబ్బాతు రెండవ దినంను) "two of the Sabbath" సోమవారం అంటారు. యేసు సబ్బాతు దినాన పునరుత్థానుడు కాలేదు, కాని వారంలో మొదటిదినం – ఆదివారం, "సబ్బాతు మొదటి దినం" అనగా సబ్బాతు దినం తర్వాత రోజున పురుత్థానుడయ్యెను (మత్తయి 28:1; మార్కు 16:1, 2; లూకా 24:1, 2; యోహాను 20:1).

ఈ వరుస సంఘటనలు కొన్ని ముఖ్యమైన వాస్తవాలను లేదా సత్యాలను దృఢపరచుతాయి:

- త్రోయలోని శిష్యులు ప్రభువు రాత్రి భోజనమును భుజించుటకు వారంలో మొదటి రోజున కూడిరి.
- మత నేపథ్యంలో, తొలి సంఘమునకు "రొట్టె విరుచుట" అనగా ప్రభువు రాత్రి

భోజనమని అర్థము.

- ఆరాధన ఉద్దేశమునకు ప్రత్యేక మత సమావేశాలు ఉపయోగించబడినవి.
- ప్రభువు రాత్రి భోజనము భుజించుటకు వారంలో మొదటి దినాన ప్రత్యేక ఉద్దేశంతో శిష్యులు కూడిరి, పౌలు ఈ సమావేశమును భోధించుటకు లేదా ప్రసంగించుటకు ఉపయోగించుకున్నాడు.
- పౌలు త్రోయలో ఏడు రోజులు ఆగి, ప్రభువు రాత్రి భోజనమును ఆచరించుటకు ఆదివారమున సంఘము కూడినప్పుడు అక్కడ ఉన్నాడు.

క్రైస్తవులు ఈ ప్రత్యేక దినాన "వారంలో ప్రతి మొదటి దినాన" (1 కొరింథీయులకు 16:2), ఆదివారమున, వారు వర్ధిల్లిన కొలది ఇచ్చుటకు మరియు ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుటకు కూడుతారు. పౌలు వచ్చినప్పుడు, చందా పోగుచేయకుండ వారంలో మొదటి దినాన వారు ఆలా ఇవ్వడానికి కూడుతారు. సంఘాలు సాధారణముగా వారంలో మొదటి దినమున కూడికను జరుపుతాయని ఇది స్పష్టము చేస్తుంది.

## చారిత్రక స్థాపన

క్రైస్తవులు సబ్బాతు దినాన గాక ఆదివారమున, వారంలో మొదటి దినాన కూడిరనే సత్యాన్ని అపొస్తలుల తర్వాత రచయితలు దృఢపరిచారు. సెవెంత్ డె ఎడ్వెంటిస్ట్ చర్చ్ స్థాపకుడైన ఎల్లెన్ జి. వైట్ (1827–1915), దీని వేరొక విధముగా బోధించాడు. కాన్‌స్టాంటైన్ (క్రీ.శ. c. 280–337) కంటె సుమారు 300 సంవత్సరాలు క్రైస్తవులు వారంలో మొదటి దినాన కూడిరని చరిత్ర తెలిపినప్పటికి, ఆదివారమున అధికారికముగా సంఘము కూడుటకు కాన్‌స్టాంటైన్ కారకుడని ఎల్లెన్ జి. వైట్ వ్రాశాడు.

> నాల్గవ శాతాబ్దపు చివరిలో రోమా సామ్రాజ్యమంతా ఆచరించే పండుగ దినముగా ఆ దినమును ఆజ్ఞపూర్వకంగా కాన్‌స్టాంటైన్ ప్రకటించాడు ... దేవునియందు భయభక్తులు గల క్రైస్తవులు ఆదివారమును కొంత పవిత్ర దినముగా భావించినప్పటికి, సబ్బాతు దినము నిజముగా ప్రభువు యొక్క పరిశుద్ధ దినమని ఎంచేవారు, దానిని పది ఆజ్ఞలలోని నాల్గవ ఆజ్ఞనను బట్టి విధేయతతో ఆచరించేవారు.[10]

> కాన్‌స్టాంటైన్ [క్రీ.శ. 321] ఆదివారపు ఆచరణను మొట్టమొదటిగా చట్టరీత్యా సమాజ చర్యగా అమలు పరచాడు.[11]

క్రైస్తవులు ఆదివారమున ఆరాధించుటకు లేదా క్రైస్తవులు కూడిక శనివారం నుండి ఆదివారానికి మార్చుటకు కాన్‌స్టాంటైన్ బలవంతము చేయలేదు. ఏది ఏమైనా క్రైస్తవులు కూడే ఆదివారమును అలాగే ఉంచాడు – అందువల్ల క్రైస్తవులు మరియు ఇతర మతశాఖలు ఆరాధనకు ఆదివారమును ప్రత్యేక దినంగా ఏర్పాటు చేసుకున్నారు. చక్రవర్తిగా ఇతడు వివిధ మతాలను సహించాడు క్రీ.శ. 313లో, లిన్సనియన్‌తో (Licinius) కలిసి కాన్‌స్టాంటైన్ పనిచేసిన విధానము – "Edict of Milan," అందరికి మతపరమైన స్వాతంత్ర్యమును అనుమతించెను. ఒక చరిత్ర కారుడు ఈలాగు వ్రాశాడు,

> 311లో వలె క్రొత్త చట్టం యిక లేదు, సహనం కొరకు ఉన్నలాంటిది కాదు; లేక ఈ

చట్టం క్రైస్తవ్యాన్ని చక్రవర్తి యొక్క మతంగా చేయలేదు. అది మనస్సాక్షి యొక్క స్వేచ్ఛను ప్రకటించింది, రోమా సామ్రాజ్యంలోని యితర మతాలతో సంపూర్ణ న్యాయపరమైన సమానత్వ హక్కును క్రైస్తవ్యానికి యిచ్చింది. ...[12]

ప్రారంభ క్రైస్తవులు ఆదివారమున కూడుకొనిరని చారిత్రక రుజువులను సంగ్రహము చేసి, "ఈ వాక్య భాగాలన్నిటిని కలిపితే ప్రారంభ క్రైస్తవులు వారంలో మొదటి దినమున, పునరుత్థాన దినమున, ఆరాధించుటకు కూడిరి"[13] అని Geoffrey W. Bromiley ముగింపు నిచ్చాడు. మన కొరకు కొన్ని చారిత్రక పత్రాలను పరీక్షించుదాం, అవి మనకు ప్రారంభ సంఘపు ఆచరణల పరిజ్ఞానము లేదా అంతరదృష్టిని కల్గిస్తాయి.

మొదటి శతాబ్దపు ముగింపులో, Pliny అను యువకుడు (క్రీ.శ. 63–113) Trajan చక్రవర్తికి క్రైస్తవ కూటములను గురించి పత్రికలో ఇలా వ్రాశాడు:

> ... వెలుతురు రాకముందు వారు నిర్దిష్టమైన నిర్ణయించబడిన రోజున కూడుకునే/ సమావేశమయ్యే అలవాటు వారికుంది. వారు క్రీస్తుకు, దేవునికివలె ఒకదాని తరువాత మరొకటి పాటను పాడినప్పుడు, తమంతట తామే పవిత్రమైన ప్రమాణమునకు బద్ధులౌతారు, ఏవిధమైన చెడు కార్యములు చేయకూడదు. మోసము చేయకూడదు, దొంగతనము లేదా వ్యభిచారము చేయకూడదు, ఎప్పుడు వారిమాట అబద్ధము కాకూడదు లేదా నమ్మినవారిని విడిపించుటకు కాదనకూడదు: అలా వేరుచేయడము వారి ఆచారము మరియు తరువాత భోజనముతో పాలుపొందుటకు తిరిగి సమావేశమౌతారు – కాని సాధారణమైన సాధువైన ఆహారమును భుజిస్తారు.[14]

Philip Schaff తన సంఘ చరిత్రలో ఈ క్రింది అర్థమును ఇచ్చు భాగమును, ఆ ప్రధాన భాగమును కలిపి ఈలాగు వ్రాశాడు:

> దీని ప్రకారము క్రైస్తవులు నిర్ణయించబడిన దినం (ఆదివారం) సూర్యోదయమున ప్రత్యుత్తరముగా దేవునికివలె క్రీస్తుకు ఒకే పాటను పాడతారు ... మరల సామాన్యమైన మరియు సాధువైన ఆహారమును భుజించుటకు (అగపే) తరువాత (సాయంకాలమున) వారు మరల సమావేశమౌతారు.[15]

Pliny పత్రిక, ఒక ప్రాపంచిక ఆధారము, బైబిల్‌తర సాక్ష్యము క్రైస్తవులు రెండు సమూహముగా ఒక నిర్ణయించబడిన దినాన, ఒక సమూహము పగలు, రెండవ సమూహము తర్వాత కూడుకునేవారు. ఆ దినము ప్రత్యేకించబడలేదు గాని, వారు వారి పనికి వెళ్ళే ముందుగా ప్రభువు రాత్రి భోజనమును ఆచరించారు, యూదుల సమాజంలో వారు దానిని సబ్బాతు దినాన చేసి యుండలేదు. తర్వాత, రోజంతా పనిచేసిన తర్వాత, వారు సామాన్యంగా చేసే సాయంత్రపు భోజనము చేసేవారు. వారి కూడికకు "నిర్ణయించబడిన దినం" సబ్బాతు దినం కాదు గాని ఆదివారమున అని తర్వాత చరిత్ర కూడా నిర్ధారించింది.

*Didach*e ("ఉపదేశములు" అని పదము యొక్క అర్థము) అనునది దైవావేశ పూరితముకాని క్రైస్తవులకు ఉపదేశించే సంపుటి, అది క్రీ.శ. 90 మరియు క్రీ.శ. 150ల మధ్య వ్రాయబడెను. అది ఈలాగు తెలుపుతుంది. "ప్రభువు దినాన మీరు సమాజముగా కూడి రొట్టెను విరచి మరియు కృతజ్ఞతలు తెలుపుడి. ..."[16] ఇంకనూ ఈ ఆధారము సబ్బాతు ఆచారము చేయుటతో "ప్రభువు దినమును" గూర్చి మాట్లాడుతుంది, అది ఆదివారమున

కూడుటకు భేదమును చూపదు.

ఇగ్నేషియస్ (క్రీ.శ. c. 35–c. 107), అను అంతియొకయలోని ఒక సంఘ నాయకుడు మరియు అపొస్తలుడైన యోహాను ఈలాగు వ్రాశాడు,

> అట్లయినయెడల, కాబట్టి పురాతనమైన క్రమములో పెంచబడినవారు. నూతన నిరీక్షణను కల్గియుంటారు, సబ్బాతును ఎంతో కాలం ఆచరింపక, ప్రభువు దినమును ఆచరించుటలో జీవించాలి, దానిమీద మరల ఆయనద్వారా మరియు ఆయన వలన మన జీవము గెంతుతుంది.[17]

ఇక్కడ ఆదివారమును సబ్బాతుతో ఆచరించుట స్పష్టమైన విభేదము కనబడుతుంది, కాని ఆరాధన ప్రత్యేకంగా తెలుపలేదు.

సుమారుగా క్రీ.శ. 130, ప్రాంతంలో వ్రాయబడిన *బర్నబా పత్రిక* ఈలాగు చేప్తుంది,

> చివరిగా ఆయన వారికి ఈలాగు చెప్పాడు; మీ అమావాస్యలు మరియు సబ్బాతులతో నేను దూరముగా ఉన్నాను (సహించు) ఆయన అర్థము ఏమిటో చూడండి; మీ ప్రస్తుతపు సబ్బాతు (నాకు) అంగీకారముకాదు. నేను చేసిన సబ్బాతులో నేను అన్ని విషయములకు విశ్రాంతినిచ్చితిని, నేను ఎనిమిదవ దినమును ఏర్పరచెదను అని మరొక లోకమును ప్రారంభించుచున్నది. ఎందువలననగా మేము ఎనిమిదవ దినమున ఉత్సాహంపొందెదము ఆ రోజును యేసు మరణమునుండి లేచెను, మరియు స్పష్టముగా పరలోకమునకు ఎక్కిపోయెను.[18]

స్పష్టముగా వారంలో ఏడవ రోజును అనుసరించుట "ఎనిమిదవ రోజు" వారంలో మొదటి దినం ఆయి ఉండవచ్చును. బర్నబా "ప్రభువు దినం" అను వాక్యభాగం లేకుండానే చెప్పాడు, అందువలన ఆదివారము ఆనందించే దినముగా గుర్తించబడుతుంది, ఎందుకనగా ఆ దినం యేసు పునరుత్థాన దినము, తర్వాత ఆయన ఆరోహణము అయ్యాడు.

ప్రారంభ క్రైస్తవ సిద్ధాంతములను నిరూపించుటలో ప్రముఖుడైన Justin Martyr (క్రీ.శ. 100–165), ఆదివారపు ఆరాధన మరియు సబ్బాతు ఆచరణ తారతమ్యమును ఈ విధముగా స్పష్టము చేశాడు:

> ఏమైనా ఇతర సంగతులున్నవా? నా స్నేహితులు, మేము దానియందు నిందించబడ్డాము, దీనికంటే, మేము ధర్మశాస్త్రమును అనుసరించము మరియు మీద చేసినట్లు మేము సబ్బాతును ఆచరించము.[19]

> మరియు ఆదివారమున, పట్టణాలలో లేదా దేశంలో నివసించు వారందరు ఒక ప్రదేశమునందు సమావేశమై మరియు అపొస్తలుల చరిత్ర లేదా ప్రవక్తల రచనలను సమయం అనుకూలించినంతవరకు చదువుతారు. ... తరువాత మేమందరము కలిసి లేచి మరియు ప్రార్థించి, మరియు మేము మునుపు చెప్పిన ప్రకారము, మా ప్రార్థన ముగించబడినప్పుడు రొట్టె మరియు ద్రాక్షారసం మరియు నీళ్ళు అందించబడతాయి. ... మరియు ప్రతివారికి పంచబడతాయి. ... కాని ఆదివారమున అందరము సాధారణ కూడిక జరుపుకుంటాము, ఎందుకనగా ఆ మొదటి రోజున దేవుడు, చీకటిని మరియు పదార్థమును వేరుచేసి ప్రపంచమును చేశాడు; మరియు మన రక్షకుడైన యేసు క్రీస్తు అదే రోజున మృతులలో నుండి లేచాడు.[20]

క్రీ.శ. 180లో, వ్రాయబడిన అపోక్రిఫల్ (దైవ ప్రేరితము కాని) అపోస్తలుల రికార్డు పేతురు కార్యములు *Acts of Peter*, సబ్బాతు దినం రద్దుపరచబడినది అని స్పష్టము చేసింది:

> పౌలు పదేపదే యూదుల వైద్యులతో కలహపడ్డాడు. వారిని ఖండించాడు, ఈలాగు చెప్పుచూ: మీ తండ్రులు క్రీస్తుమీద చేతులువేశారు. వారి సబ్బాతులను ఎత్తివేశాడు మరియు ఉపవాసము మరియు పవిత్ర దినములు మరియు సున్నతి మరియు మానవ సిద్ధాంతములను మరియు ఇతర ఆచారములను ఆయన (క్రీస్తు) ఖండించాడు.[21]

విస్తారముగా పురాతన క్రైస్తవ రచయితలలో అందరికంటె ఎక్కువ గౌరవించబడినవాడైన రోమన్ టెర్టుల్లియన్ the Roman Tertullian ((క్రీ.శ. 160–220), క్రైస్తవులు సబ్బాతు దినమున ఎంతోకాలం ఆచరించలేదని తెలిపాడు.

> మనవలన, ఎవరికి సబ్బాతులు నూతనమైనవి. …[22]
>
> అది అనుసరించును, ఆ ప్రకారముగా, అది శరీర సంబంధమైన సున్నతిని ఎత్తివేయడంలో చాలా మట్టుకు మరియు పాత ధర్మశాస్త్రము ప్రత్యేకమైన కాలములలో వినియోగించబడునట్లు ప్రదర్శించబడెను, అలాగే సబ్బాతు ఆచరణము తాత్కాలికముగా ప్రదర్శించబడెను.[23]

"సంఘ చరిత్రకు, పితామహుడుగా" తలంచబడిన, కైసరయ వాడైన ఇసూబియస్, సుమారు క్రీ.శ. 300. సం. లలో రెండు పరస్పర విరుద్ధమైన తెగలు ఎబోనైట్స్ (యూదులు ఆచారపు తెగ) మరియు ఇతర క్రైస్తవ సమాజపువారు ఉన్నట్లు రికార్డు చేశాడు,

> వారు కూడ [యితర ఎబొనైటు గ్రూపువలె] సబ్బాతును మరియు యూదుల ఇతర ఉపదేశమువలె ఆచరిస్తారు. కాని మరొక ప్రక్క ప్రభువు పునరుద్ధానమును జ్ఞాపకము చేసుకొనుటలో మనవలె వారుకూడ ప్రభువు దినమును ఆచరిస్తారు.[24]

ఆదరించబడు Schaff చరిత్ర ఈవిధముగా తెలుపుతుంది,

> విశ్వవ్యాప్తముగా మరియు అవిరుద్ధమైన ఆదివారపు ఆచరణపు మూలాలు అపొస్తలుల ఆచరణలో ఉన్నాయనే సత్యానికి వివరణ రెండవ శతాబ్దములో మాత్రమే కలిగినది. కాన్‌స్టాంటైన్ కాలానికి ముందు నాగరికతలో బలం లేనందున అలాంటి ఆచరణ చాలా అభినందించదగినది, మరియు వారు క్రైస్తవులు కానివారి యజమానులు మరియు ఉద్యోగమిచ్చేవారిమీద ఆధారపడడంవలన చాలా ఇబ్బందులతో కూడియుండి ఉంటుంది.[25]

Willy Rordorf ఈ విధముగా ముగింపు నిచ్చారు,

> … పురాతన సంఘములో ప్రభువురాత్రి భోజనము ఉత్సవము లేకుండా స్థానిక సంఘము ఆదివారమును గడుపుట అనాలోచితముగా ఉండేది. ప్రభువురాత్రి భోజనములేకుండ ఆదివారము బొత్తిగా శూన్యమైయుండెను; ఆరాధనకు యితర పరిచర్య భాగములలో వారి మధ్య ప్రభువురాత్రి భోజనము కేంద్రబిందువు అవుతుంది. ఇతర సమయాలలో సాధారణ ప్రార్థనకు లేదా సాధారణ భోజనమునకు కూడికలు ఉంటాయి. కాని ఆదివారము మాత్రమే ప్రభువు భోజనము జరుగుతుంది.[26]

## ప్రతివారము ఆచరించుట

వివిధ మతశాఖలు ప్రభువు రాత్రి భోజనమును వివిధ సమయములలో మరియు వివిధ అంతరములలో – సంవత్సరానికి ఒక సారి, సంవత్సరానికి రెండుసార్లు, సంవత్సరానికి 4 సార్లు, నెల కొకసారి, వారానికి ఒకసారి, ప్రతి రోజు లేదా ప్రత్యేకమైన సమయం లేకుండా తీసుకుంటారు. కొంతమంది వివాహ దినాన, బాప్తిస్మపు దినానికి, ఇతర సందర్భాలకు గుర్తుగా దీనిని చేస్తుంటారు. క్రొత్త నిబంధన వారములో ఒక రోజును తెలుపుతుంది, ఆ రోజులో ఏ సమయములలో ప్రభువు రాత్రి భోజనమును ఆచరించాలో తెలుపదు.

విశ్వవ్యాప్తముగా రెండవ శతాబ్దములో, అపొస్తలుల బోధపై ఆధారపడి ఆదివారమున ప్రభువు రాత్రి భోజనమును ఆచరించారు. ఆఫ్రికా నుండి రోమా వరకు మరియు రోమా సామ్రాజ్యము అంతట విడువకుండ ఎందుకు అలా ఆదివారమున కూడి ప్రభువు రాత్రి భోజనమును ఆచరిస్తున్నాయి? వీరు బాప్తిస్మమిచ్చిన వారందరికి "నేను మీకు ఆజ్ఞాపించిన వాటన్నిటిని గైకొనవలెనని" (మత్తయి 28:20), బోధించుమని యేసు అపొస్తులులకు చెప్పాడు, మరియు ప్రారంభ సంఘము అపొస్తలుల బోధను (అపొస్తలుల కార్యములకు 2:42) అనుసరించారు. ఆదివారమే కూడి ప్రభువును జ్ఞాపకం చేసుకొనుట ప్రభువు రాత్రి భోజనమును, ప్రతి ఆకరివారము ఆచరించుట నిస్సందేహముగా అపొస్తలులచే ఇవ్వబడిన అధికారమైయుంది.

ఒక ఆచారము యేసు వలన వచ్చిన దాని కనుగొన్నప్పుడు ఏక రీతిగా మొదటి మరియు రెండవ శతాబ్దాలలోని సంఘాలు అనుసరించాయి వారి ఉదాహరణను అనుసరించుట క్షేమకరమైన పద్ధతి ప్రభువు రాత్రి భోజనమునకు సంబంధించి, ప్రారంభ సంఘము కూడిక దినాన్ని నిశ్చయించుకొనుట అనేది వారిలో ఇతర దినాలను ఎన్నుకొనుట కంటె శ్రేష్ఠమైనది.

మొదటి రెండు శతాబ్దాల చారిత్రిక రికార్డులు ఆదివారము గాక ఇతర దినాలలో ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందినట్లు ఏ ఉదాహరణను ఇవ్వరు. ఇతర కాలాలలో లేదా సమయాలలో ఆచరించుట క్రొత్త నిబంధన అధికారము కాదు. ప్రారంభ సంఘాలు ముందుగా చేసినవి కానివై యుంటాయి.

## సారాంశము

సంఘము ప్రారంభము నుండి ప్రతివారము ఆదివారమున వారి కానుకలు సమర్పించుటకు మరియు ప్రభువు రాత్రి భోజనమును ఆచరించుటకు కూడియున్నట్లు సాక్షిలో ముంచివేయుచున్నది. వారు ఇతర ఉద్దేశమునకు ప్రార్థించుటకు (అపొస్తలుల కార్యములు 4:23–31; 6:6; 12:12); రిపోర్టులకు (అపొస్తలుల కార్యములు 4:23; 14:27); మరియు నిర్ణయాలు చేయుటకు (అపొస్తలుల కార్యములు 15:6, 7). ఆ దినముగా కూడిరి. ఏమైనప్పటికీ, కానుకలు సమర్పించుటకు, ప్రభువు రాత్రి భోజనము చేయుటకు ఆదివారము, మొదటి దినమై యుండెను. చేయుటకు ఆదివారము, వారంలో మొదటి దినమైయుండెను.

---

సూచనలు

[1]Willy Rordorf, *Sunday*, trans. A. A. K. Graham (Philadelphia: Westminster Press, 1968), 199. [2]Everett Ferguson, *Early Christians Speak* (Abilene, Tex.: Biblical Research Press, 1981),

70. [3]"Note that '*kuriakos*' is an adjective, for which no exact English equivalent is available. Only other occurrence in N.T., Rev. 1.10" (Alfred Marshall, *The R.S.V. Interlinear Greek-English New Testament* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1970], 687). [4]lbid., 957. [5]G. H. Waterman, "Lord's Day," *The Zondervan Pictorial Encyclopedia of the Bible,* ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975), 3:965. [6]Isbon T. Beckwith, *The Apocalypse of John* (New York: Macmillan Co., 1919; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1967), 435. [7]చూడు యెషయా 2:12; యిర్మీయా 46:10; విలాపవాక్యములు 2:2; యెహెజ్కేలు 13:5; యోవేలు 1:15; ఆమోసు 5:20; ఓబద్యా 15; జెఫన్యా 1:8; మలాకీ 4:5. [8]చూడు 1 కొరింథీయులకు 1:8; 5:5; 2 కొరింథీయులకు 1:14; 2 థెస్సలొనీయులకు 5:2; 2 పేతురు 3:10. [9]Beckwith, 3:435. [10]Ellen G. White, *The great Controversy Between Christ and Satan* (Mountain View, Calif.: Pacific Press Publishing Assoc., 1888; reprint, 1948), 53.

[11]Ibid., 574. [12]Williston Walker, *A History of the Christian Church,* 3d ed., rev. Robert T. Handy (New York: Charles Scribner's Sons, 1970), 101. [13]Geoffrey W. Bromiley, "Lord's Day," *The International Standard Bible Encyclopedia,* ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:159. [14]Pliny *Letters* 10.96. [15]Philip Schaff, *History of the Christian Church,* vol. 1 (New York: Charles Scribner and Co., 1869), 382. [16]*Didache* 14:1. [17]*Ignatius Magnesians* 9. (Emphasis mine.) [18]Barnabas *Epistle* 15:8, 9. (Emphasis mine.) [19]Justin Martyr *Dialogue with Trypho* 10:1. [20]Justin Martyr *1 Apology* 67:3.

[21]*Acts of Peter* 3:1. [22]Tertullian *On Idolatry* 14:6. [23]Tertullian *An Answer to the Jews* 4:1. [24]Eusebius *Ecclesiastical History* 3.27. [25]Philip Schaff, *History of the Christian Church,* vol. 1, 3d rev. (New York: Charles Scribner's Sons, 1890), 478-79. [26]Rordorf, 305.